పేదల ఆరోగ్యానికి సీఎం జగన్ భరోసా

- ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ
- జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల సందర్శన
- రోగుల సేవలపై ఆరా



రావికమతం: రోగులను పరీక్షిస్తున్న వైద్య నిపుణురాలు ఐశ్వర్య



రోలుగుంట: పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



బుచ్చెయ్యపేట: డాక్టర్‌తో మాట్లాడుతున్న విప్ కరణం ధర్మశ్రీ



కె.కోటపాడు: పౌష్టికాహార ప్రదర్శనను తిలకిస్తున్న జెడ్పీటీసీ అనురాధ



దేవరాపల్లి: ఎ.కొత్తపల్లిలో వైద్య సేవలపై ఆరా తీస్తున్న జెడ్పీటీసీ కర్రి సత్యం

చోడవరం: పేదల ఆరోగ్యానికి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి భరోసాగా నిలుస్తున్నారని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ తెలిపారు. బుధవారం వెంకన్నపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. ఈ శిబిరాన్ని ఆయనతోపాటు వైఎస్సార్‌సీపీ వైద్యుల విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బండారు సత్యనారాయణ, కార్యదర్శి డాక్టర్ దేవరపల్లి రవి పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యులకు పలు సూచనలు చేశారు. ప్రజల ఆరోగ్యంపై సీఎం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని ధర్మశ్రీ అన్నారు. ఇప్పటికే ప్రభుత్వ ఆస్పత్రులు ఆధునీకీకరించడంతోపాటు 108, 104 అంబులెన్సుల సేవలు మరింత విస్తృతం చేశారన్నారు. ఇక్కడ వైద్య శిబిరంలో అన్ని విభాగాల వైద్యులు 315 మందిని పరీక్షించారు. ఎంపీపీ గాడి కాసు, ఎంపీడీవో శ్యామ్‌సుందర్, తహసీల్దార్ తిరుమలబాబు, సర్పంచ్ మొల్లి ఈశ్వరరావు, బీసీ సెల్ మండలాధ్యక్షుడు మొల్లి సోమునాయుడు, మాజీ జెడ్పీటీసీ బొడ్డేడ సూర్యనారాయణ, పార్టీ మండలాధ్యక్షుడు దొడ్డి వెంకట్రావు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రోలుగుంట: గ్రామాల్లో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. బుధవారం కొండలపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. 316 మంది రోగులను వైద్య నిపుణులు జి. సువర్ణ, శ్రావణి, సునీత, వరప్రసన్న పరీక్షలు చేశారు. అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఐసీడీఎస్, ప్రకృతి వ్యవసాయశాఖ సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహార, కూరగాయల స్టాళ్లను విప్ ధర్మశ్రీ, ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, పార్టీ మండలాధ్యక్షుడు రామస్ పరిశీలించారు. సర్పంచ్ బంటు లక్ష్మి, మాజీ సర్పంచ్ బంటు సూర్యసన్యాసిదేముళ్లు తదితరులు పాల్గొన్నారు,

బుచ్చెయ్యపేట/రావికమతం: బుచ్చెయ్యపేట మండలం కొమళ్లపూడి, రావికమతం మండలం కొత్తకోటలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ బుధవారం పరిశీలించారు. వైద్య సేవలు సంక్రమంగా అందుతున్నాయా లేదా అని రోగులను అడిగి తెలుసుకున్నారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలన్న సంకల్పంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమం ప్రవేశ పెట్టారన్నారు. కొమళ్లపూడిలో గ్రామస్తులతోపాటు గంటికొర్లాం, బుదిరెడ్లపాలెం తదితర గ్రామాల ప్రజలకు వైద్యులు రమేష్, మౌనిక పరీక్షించి మందులు అందించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషకాహార ఉత్పత్తుల స్టాల్‌ను పరిశీలించారు. కొత్తకోట శిబిరంలో 471 మందికి చిన్నపిల్లల ప్రత్యేక వైద్యనిపుణులు నితాష్‌రావు, జనరల్ ఎండీ ఐశ్వర్య, కొత్తకోట పీహెచ్‌సీ వైద్యాధికారి సురేఖ వైద్య సేవలందించారు. విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి, మోటూరి చిన్నంనాయుడు, గేదెల వెంకయమ్మ, అర్జున అప్పారావు, ఎస్.నానాజీ, బాబూరావు, తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో సువర్ణరాజు పాల్గొన్నారు.

ప్రజల చెంతనే వైద్యం

కె.కోటపాడు: సీఎం జగన్ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్న లక్ష్యంతోనే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు, జెడ్పీటీసీ ఈర్లె అనురాధ తెలిపారు. కొరువాడలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆమె పరిశీలించారు. స్పెషలిస్టు వైద్యులతో ఆరోగ్య పరీక్షలు చేస్తున్నారని, సద్వినియోగం చేసుకోవాలని రోగులకు వివరించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార స్టాళ్లను తిలకించారు. కొరువాడ, డి.అగ్రహారం గ్రామాలకు చెందిన 329 మందికి వైద్య సేవలతోపాటు మందులు ఇచ్చినట్లు లంకవానిపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారి శైలజ తెలిపారు. ఎంపీటీసీ చీపురపల్లి అచ్చిబాబు, డి.అగ్రహారం సర్పంచ్ వేచలపు గున్నమ్మ, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం మండలాధ్యక్షుడు గొర్రుపోటు వెంకటరావు, గండి కోటేశ్వరరావు, పీఎంసీ కమిటీ చైర్మన్ సింగంపల్లి పద్మ పాల్గొన్నారు.

దేవరాపల్లి: జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేదల ఆరోగ్యానికి సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి భరోసా కల్పించారని జెడ్పీటీసీ కర్రి సత్యం అన్నారు. ఎ. కొత్తపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంప్‌ను బుధవారం ఆయన సందర్శించారు. అక్కడ అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను పర్యవేక్షించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా గ్రామాల్లో స్పెషలిస్టు వైద్యులతో వైద్య సేవలతోపాటు 105 రకాల మందులు, 14 రకాల ల్యాబ్ పరీక్షలను చేస్తున్నారన్నారు. ఈ హెల్త్ క్యాంప్‌లో జనరల్ మెడిసిన్ డాక్టరు డి. అరుణకుమార్, ఈఎన్‌టీ డాక్టరు సిహెచ్. శ్రీప్రియ, జనరల్ వైద్యులు పూజ్య మేఘన, డి. గోవిందరెడ్డి 390 మందికి వైద్య సేవలందించారు. ఎంపీడీవో సిహెచ్. సుబ్బలక్ష్మి, ఉప సర్పంచ్ పందూరు సరువునాయుడు, పంచాయతీ సెక్రటరీ టి. పవన్‌కుమార్ పాల్గొన్నారు.

మాడుగుల: ఒమ్మలిలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరాన్ని ఎంపీపీ వేమవరపు రామధర్మజ ప్రారంభించారు. అంగన్‌వాడీ, సేంద్రియ వ్యవసాయానికి సంబంధించిన స్టాళ్లను పరిశీలించారు. 350 మంది రోగులును కె.జె.పురం పీహెచ్‌సీ వైద్యాధికారులు కె. లీలాప్రసాదు, ఎస్.వి.ప్రసాదపాత్రుడు, రేవతి, సంతోష్ కుమార్ పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్ రోగులకు కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఎంపీడీవో పి.ఎస్.ఎల్.వి. మీనాకుమారి, సర్పంచ్ సుంకర సింహచలంనాయుడు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి బొద్దాపు భాస్కరరావు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు బొద్దాపు దేముడునాయుడు, ఎంపీటీసీ సభ్యురాలు గూడెపు సత్యవతి, ఐసీడీఎస్ సీడీపీవో సిహెచ్. శ్రీదేవి, సూపర్‌వైజరు చిన్నమ్మలు పాల్గొన్నారు.

గొలుగొండ: ఏటిగైరంపేటలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. 290 మంది రోగులు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. గొలుగొండ, చీడిగుమ్మల పీహెచ్‌సీ వైద్యాధికారులు, వైద్య సిబ్బంది రోగులకు సేవలందించారు. కార్యక్రమంలో ఎంపీపీ గజ్జలపు మణికుమారి, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, ఏఎంసీ చైర్మన్ సత్యనారాయణ, వైస్ ఎంపీపీ సుర్ల బాబ్జి, చోద్యం సహకార బ్యాంక్ పర్సన్ ఇన్‌చార్జి పెద్దిరాజు, పాము అప్పలనాయుడు పాల్గొన్నారు.

నేడు మాడుగులలో

మాడుగుల రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం గురువారం మాడుగుల హైస్కూలులో నిర్వహించనున్నట్టు కె. జె.పురం పీహెచ్‌సీ వైద్యాధికారి ఎస్. వి.ఎస్.ఎస్. ప్రసాదుపాత్రుడు బుధవారం తెలిపారు. మాడుగుల సచివాలయం -3 పరిధిలో రోగులను పరీక్షిస్తారన్నారు.

బల్లిపాలెంలో..

రోలుగుంట: బల్లిపాలెంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో కె.ప్రభాకరరావు తెలిపారు. ఈ శిబిరంతో పలు విభాగాలకు చెందిన వైద్య నిపుణులు కంటి, రక్త, సుగర్, బి.పి తదితర పరీక్షలు ఉచితంగా చేసి మందులు పంపిణీ చేస్తారన్నారు.



గొలుగొండ: వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు



మాడుగుల: వృద్ధురాలికి కళ్లజోడు అందజేస్తున్న వైస్ ఎంపీపీ రాజారామ్



మాడుగుల: ఒమ్మలిలో స్టాళ్లను పరిశీలిస్తున్న ఎంపీపీ రామధర్మజ

క్లుప్తంగా

ఉపాధి పనులు గుర్తించి చేపట్టండి



మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ రాజారామ్

మాడుగుల రూరల్: అత్యవసరమైన ఉపాధి హామీ పనులు వెంటనే గుర్తించి చేపట్టాలని వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్ అన్నారు. బుధవారం జె.డి.పేటలో ఉపాధి హామీ పథకం వార్షిక ప్రణాళిక పనులు గుర్తింపు గ్రామసభ నిర్వహించారు. పంచాయతీ పరిధిలో అవసరమైన పనులను గ్రామసభలో గుర్తించారు. ఎంపీడీవో పి.ఎస్.ఎల్.మీనాకుమారి, సర్పంచ్ కోశిరెడ్డి కృష్ణమూర్తి, ఉపాధి ఈసీ ఉమాశంకర్, పంచాయతీ కార్యదర్శి వెత్సా రమేశ్, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం



విరాళం అందజేస్తున్న దాడి అప్పలనాయుడు కుటుంబ సభ్యులు

మాడుగుల రూరల్: కె.జె.పురం తాచేరు నది ఒడ్డున విజయ కనకదుర్గ ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకొస్తున్నారు. ఇందులో భాగంగా గ్రామానికి చెందిన దాడి అప్పలనాయుడు (అమ్మ డిజిటల్స్) లక్షా నూట పదహారు రూపాయల విరాళాన్ని బుధవారం ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ కాళ్ల చిన్న అప్పలనాయుడుకు అందజేశారు. వచ్చే ఏడాది విజయ దశమికి ఆలయ నిర్మాణం పూర్తి చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు చిన అప్పలనాయుడు తదితర్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన తప్పనిసరి



పెట్రోల్ బంక్ వద్ద సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మాడుగుల: పెట్రోల్ బంకుల వద్ద తగు జాగ్రత్తలు తీసుకుంటే ఎటువంటి ప్రమాదాలు సంభవించబోవని మాడుగుల అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. వీక్లీ అవేర్‌నెస్ కార్యక్రమంలో భాగంగా బుధవారం సాయంత్రం ఘాట్‌రోడ్డు జంక్షన్‌లో పెట్రోల్ బంకు వద్ద అక్కడ సిబ్బందికి ప్రమాదాల సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి డెమో నిర్వహించారు. పెట్రోల్ బంకుల వద్ద ఫోన్లో మాట్లాడటం వంటివి చేయొద్దన్నారు. ఎస్ఎఫ్‌వో వి. రాజేశ్వరావు, ఎల్.ఎఫ్ ఎస్. రామారావు, సిబ్బంది ఎస్.కె. మదీనా, మణికుమార్, చిన్నంనాయుడు పాల్గొన్నారు.

దేవీ ఆలయ కమిటీకి సత్కారం



దేవీ కమిటీ సభ్యులను సత్కరిస్తున్న మోటార్ యూనియన్ సభ్యులు

మాడుగుల: దేవీ శరన్నవరాత్రోత్సవాలను అతివైభవంగా నిర్వహించడానికి కృషి చేసిన దేవీ ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎస్.వి.కొండలరావు, కార్యదర్శి ఇల్లపు రమణ, కమిటీ సభ్యుడు ఎ.ఎన్.వి ప్రసాదరావు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శ్రీనాథు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావులను స్థానిక మోటార్ యూనియన్ సభ్యులు బుధవారం దుశ్శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. మాడుగుల పట్టణ ఆర్టీసీ మోటార్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

రేపు బుచ్చెయ్యపేటలో జగనన్నకు చెబుదాం

బుచ్చెయ్యపేట: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఈ నెల 27న జగనన్నకు చెబుదాం (స్పందన) నిర్వహించనున్నట్లు తహసీల్దార్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి నిర్వహించే ఈ కార్యక్రమంలో కలెక్టర్, జేసీ, ఇతర శాఖల అధికారులు పాల్గొని ప్రజా సమస్యలు పరిష్కరిస్తారన్నారు.

వాసవీ క్లబ్ వ్యవస్థాపకునికి ఘన నివాళి



వాసవీ క్లబ్ వ్యవస్థాపకుడు గుప్తాకు సభ్యుల నివాళులు

చోడవరం రూరల్: స్వాతంత్ర్య సమర యోధుడు, వాసవీ క్లబ్ వ్యవస్థాపకుడు కల్వకుంట్ల చంద్రశేఖర గుప్తా వర్ధంతిని బుధవారం స్థానిక వాసవీ క్లబ్ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవీ, వనితా క్లబ్ ఆధ్వర్యంలో ఎనిమిది మంది పేదలకు పింఛన్లు అందజేశారు. స్థానిక కన్యకాపరమేశ్వరి దేవాలయంలో వాసవీ క్లబ్, వనితా క్లబ్, యూత్ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో కె.సి.గుప్తా చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళులర్పించారు. గుప్తా స్థాపించిన ఆర్య వైశ్య సంఘాలు, అసోసియేషన్లు, సమాజ సేవలు, స్వాతంత్ర్య సమరంలో ఆయన పాత్ర గురించి వక్తలు కొనియాడారు. ముఖ్య అతిథిగా కలగర్ల శేషగిరిరావు పాల్గొన్న కార్యక్రమంలో పూసర్ల రమణమూర్తి, పూసర్ల సతీష్, క్లబ్ ట్రెజరర్ భోగవిల్లి గణేష్, యూత్ క్లబ్ ప్రెసిడెంట్ కొల్లూరి మణికుమార్, సెక్రటరీ కేతవరపు రామకృష్ణ, కోశాధికారి పూసర్ల కిరణ్, యూత్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ సత్యవరపు శ్రీనివాసరావు, క్లబ్ పూర్వపు అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో రాణించాలి

కొరువాడ విద్యార్థులకు జెడ్పీటీసీ అనురాధ అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న జెడ్పీటీసీ అనురాధ, హెచ్‌ఎం కమలాకుమారి

కె.కోటపాడు: క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రదర్శనతో పాఠశాలకు, మన ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు, జెడ్పీటీసీ ఈర్లె అనురాధ ఆకాంక్షించారు. కొరువాడ జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 12న పాడేరులో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్-14 బాలికల విభాగం వాలీబాల్‌లో వనుము గోవర్ధిని, ఈ నెల 13న విశాఖపట్నంలో అండర్-14 బాలికల విభాగం సాఫ్ట్‌బాల్ పోటీల్లో వేచలపు మానస, మాకవరపాలెంలో అండర్-14 బాలుర విభాగం కబడ్డీలో సిహెచ్.రామారావు ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. వీరిని స్థానిక పాఠశాల ఆవరణలో బుధవారం హెచ్‌ఎం కమలాకుమారితో కలిసి జెడ్పీటీసీ అభినందించారు. ఎంపీటీసీ చీపురపల్లి అచ్చిబాబు, వేచలపు పైడంనాయుడు, గొర్రుపోటు వెంకటరావు, పీడీ దేముళ్లు, పీఎంసీ కమిటీ చైర్మన్ సింగంపల్లి పద్మ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా బోధన



విద్యార్థులతో పాఠాన్ని చదివిస్తున్న ఎంఈవో కామిరెడ్డి వరహాలబాబు

నాతవరం: ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులకు బోధించాలని ఎంఈవో కామిరెడ్డి వరహాలబాబు తెలిపారు. స్థానిక యూపీ పాఠశాలను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించే విధానాన్ని స్వయంగా పరిశీలించారు. విద్యార్థులతో పాఠ్యాంశాలను చదివించి విద్యా సామర్థ్యాన్ని అంచనా వేశారు. అనంతరం మాట్లాడుతూ కాలానుగుణంగా వస్తున్న మార్పులతో బోధన చేయాలన్నారు. పాఠశాల అభివృద్ధి కమిటీ సమావేశం ప్రతి నెలా విధిగా నిర్వహించి వారి సూచనల మేరకు అభివృద్ధి చేసే బాధ్యత హెచ్‌ఎంలదే అన్నారు. మధ్యాహ్న భోజన పథకం మెనూ సక్రమంగా అమలు చేయాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. మరుగుదొడ్ల శుభ్రత విషయంలోనూ జాగ్రత్తలు పాటించాలన్నారు. ఉపాధ్యాయులు, సీఆర్పీ పాల్గొన్నారు.

నాతవరం ఎస్ఐగా రామారావు బాధ్యతలు



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్సై రామారావు

నాతవరం: ఫ్రెండ్లీ పోలీసు విధానానికి అధిక ప్రాధాన్యమిస్తానని ఎస్ఐ రామారావు తెలిపారు. బుధవారం ఆయన ఇక్కడ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్ఐ డి.లక్ష్మీనారాయణ అనకాపల్లికి బదిలీ కావడంతో అతని స్థానంలో నర్సీపట్నం రూరల్ ఎస్ఐగా పని చేస్తున్న రామారావును నియమించిన విషయం విదితమే. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు అరికట్టేందుకు దృష్టి సారిస్తానన్నారు. పోలీసు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులను ఆప్యాయంగా పలకరించి వారి సమస్యల పరిష్కరిస్తానని తెలిపారు. సైబర్ మోసాలపై ప్రజలను అప్రమత్తం చేస్తామన్నారు.

దేవరాపల్లిలో వైఎస్సార్‌సీపీ సమావేశం నేడు

దేవరాపల్లి: స్థానిక రైవాడ అతిథి గృహం వద్ద గురువారం వైఎస్సార్‌సీపీ సమావేశం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండలాధ్యక్షుడు బూరె బాబూరావు తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు జరిగే ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. సమావేశానికి వైఎస్సార్‌సీపీ అన్ని విభాగాల అధ్యక్షులు, వైస్ ఎంపీపీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్పొరేషన్ల డైరెక్టర్లు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు పాల్గొనాలని కోరారు.

నేడు చీడికాడలో..

మాడుగుల: చీడికాడ వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గురువారం ఉదయం 9 గంటలకు పార్టీ సమావేశం నిర్వహించనున్నట్టు పార్టీ మండలాధ్యక్షుడు గొల్లవిల్లి రాజబాబు తెలిపారు. వచ్చే నెలలో జరగనున్న బస్సుయాత్ర గురించి ఈ సమావేశంలో చర్చిస్తామన్నారు. మండలంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జులు, తదితరులు విధిగా హాజరు కావాలని కోరారు.

రైతులకు నిత్యం అందుబాటులో ఉండాల్సిందే..

శిక్షణ కార్యక్రమంలో ఏడీఏ శ్రీదేవి



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏడీఏ శ్రీదేవి

నర్సీపట్నం: రైతు భరోసా కేంద్రాల్లో సిబ్బంది నిత్యం రైతులకు అందుబాటులో ఉండాలని నర్సీపట్నం డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకురాలు టి.శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన వీఏఏ, వీహెచ్ఏలకు బుధవారం స్థానిక కార్యాలయంలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు అవసరమైన సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ పథకాలను రైతులకు చేరవేయాలన్నారు. ఆర్బీకే సిబ్బంది క్షేత్రస్థాయి పరిశీలన చేయాలన్నారు. అనంతరం కొండెంపూడి కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ ఎస్.రాజ్‌కుమార్ ప్రస్తుతం పంటలను ఆశించే పురుగులు, తెగుళ్లను గుర్తించే విధానంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాలకు చెందిన ఏవోలు, సిబ్బంది పాల్గొన్నారు.

దళిత విప్లవ కవి ప్రసాద్



విప్లవ కవి ప్రసాద్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ సభ్యులు

నర్సీపట్నం: దళిత విప్లవ కవి కలేకూరు ప్రసాద్ 61వ జయంతిని దళిత సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ చిత్రపటానికి పూలమాల వేసి జిల్లా, డివిజన్ విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సభ్యులు ఎం.అప్పలరాజు, చిట్ల చలపతిరావు నివాళులర్పించారు. ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ విప్లవ కవి పీపుల్స్ ఉద్యమంలో కొంతకాలం పని చేసి, అక్కడ కుల వివక్ష ఉండడంతో బయటికి వచ్చేశారన్నారు. అనేక పత్రికలకు సంపాదకీయం రాశారన్నారు. సమాజంలో రుగ్మతలను రూపుమాపుటకు తన పాటల ద్వారా చైతన్యం తీసుకువచ్చారన్నారు. ఇటువంటి మేధావుని దళిత జాతి కోల్పోవటం దురదృష్టకరమన్నారు. దళిత ఉద్యమ నాయకుడు కత్తి పద్మారావుతో కలిసి అనేక దళిత ఉద్యమాలు చేపట్టారన్నారు. కార్యక్రమంలో దళిత నాయకులు యాదగిరి దాసు, ఎస్.నూకరాజు, సతీష్, వరహాలబాబు పాల్గొన్నారు.

ఘనంగా దుర్గమ్మ విగ్రహ నిమజ్జనం



కె.జె.పురంలో దుర్గమ్మను ఊరేగిస్తున్న భక్తులు



కోలాటం ఆడుతున్న చిన్నారులు


మాడుగుల రూరల్: కె.జె.పురంలో దుర్గమ్మ విగ్రహ నిమజ్జనోత్సవం బుధవారం రాత్రి ఘనంగా జరిగింది. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఇక్కడ కళావేదిక మీద ఈ నెల 15న ఏర్పాటు చేసిన దుర్గమ్మ విగ్రహాన్ని పుర వీధుల్లో ఊరేగించారు. ఆ సమయంలో చిన్నారుల కోలాటం, చిటికెల భజన, సాము గరడీలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం తాచేరు నదిలో అమ్మవారి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భవానీ భక్తులు పాల్గొన్నారు.

28న కొబ్బరి చెక్కల వేలం పాట

తుమ్మపాల: మండలంలోని సత్యనారాయణపురం సత్యనారాయణ స్వామి ఆలయంలో దేవీ నవరాత్రులు పురస్కరించుకుని భక్తులు సమర్పించిన కొబ్బరి చెక్కలకు ఈ నెల 28న ఉదయం 11 గంటలకు టెండర్, బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు దేవాలయం ఈవో కె.శ్రీనివాసరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

ఆసక్తి గల వారు ప్రథమ ధరావతు రూ.5 వేలు చెల్లించి పాల్గొనవచ్చన్నారు. హెచ్చు పాటదారుడు పాట పూర్తయిన వెంటనే మొత్తం నగదు చెల్లించాల్సి ఉంటుందన్నారు. పాటలో పాల్గొనేందుకు హిందువులు మాత్రమే అర్హులని, ఏదైనా ఒరిజినల్ గుర్తింపు కార్డు జిరాక్స్ తీసుకు వచ్చి, డిపాజిట్ చెల్లించాలన్నారు.

ఉప ఖజానా విశ్రాంత అధికారి మృతికి సంతాపం



వెంకునాయుడు

చోడవరం రూరల్: స్థానిక ఉప ఖజానాలో సుదీర్ఘ కాలం వివిధ హోదాల్లో పని చేసి ఉప ఖజానాధికారిగా ఉద్యోగ విరమణ చేసిన పెచ్చేటి వెంకునాయుడు(90) బుధవారం మృతి చెందారు. ప్రభుత్వ పింఛనుదారుల సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడిగా చేసిన ఆయన మాడుగుల మండలం జంపెనలో 1936లో జన్మించారు. నర్సీపట్నం ఉప ఖజానాలో అకౌంటెంట్‌గా 1957 ఆగస్టు 29న ఉద్యోగంలో చేరారు. అదే హోదాలో 1959 జూలై 1న చోడవరం ట్రెజరీకి బదలీపై వచ్చారు. 1978లో సీనియర్ అకౌంటెంట్‌గా పదోన్నతి పొంది 1993 ఆగస్టు 12 నుంచి సబ్ ట్రెజరీ ఆఫీసర్‌గా చోడవరంలోనే 1994 జూన్ నెలాఖరున తన ఉద్యోగ విరమణ చేశారు. సబ్ ట్రెజరీ ఆఫసర్‌గా ఈ ప్రాంత వాసులకు మేలైన సేవలందించి అందరివాడయ్యారు. ఉద్యోగానంతరం ప్రభుత్వ పింఛనుదారుల సంక్షేమ సంఘాన్ని స్థాపించి దాదాపు 20 ఏళ్ల పాటు సంఘం అధ్యక్షునిగా సేవలందించారు. వార్ధక్యంతో బుధవారం కన్నుమూసారు. ఆయన భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వెంకునాయుడు మృతి పట్ల పలువురు తమ సంతాపాన్ని ప్రకటించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి, తమ సానుభూతి వ్యక్తం చేశారు.